మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 29 ఏప్రిల్ 2024 పేజీలు 8


## విద్యుత్ షాక్ తో గడ్డివాము దగ్ధం

- రూ.50.000లు ఆస్థి నష్టం
- రైతుకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలి



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఫర్థి పూర్ గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన యువరైతు తెలుగు రమేష్. 4. ట్రాక్టర్ల గడ్డి వాము విద్యుత్తు షాక్ తో దగ్ధం అయ్యింది గడ్డివాము ధర. రూ 50. వేల రూపాయల విలువ ఉంటుందనీ యువ రైతు తెలుగు రమేష్ తెలిపారు. నష్ట పోయిన రైతుకు ప్రభుత్వము నుంచి ఆర్థిక సహాయం అందించి ఆదు కోవాలని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి దృష్టికి మండల కాంగ్రెస్ నాయకులు తెలుగు వెంకటేష్ తీసుకెళ్లడం జరిగింది సంఘట స్థలానికి ఫైర్ ఇంజన్ చేరుకొని మంటలనుఅదుపు చేయడం జరిగింది.

# వ్యవసాయంపై మమకారం పశుపోషణకు సహకారం

- సిట్టింగ్ ఎంపి మన్నె మనోగతం
- మచ్చలేని నేత శ్రీనివాస్ రెడ్డి
- కాంగ్రెస్, బిజెపిలకు ధీటుగా సమర శంఖం
- యంయస్‌యన్ కంపెనిలో వేలాదిగా ఉద్యోగాల కల్పన
- కెసిఆర్ రోడ్ షోతో గులాబి నేతల్లో జోష్







**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** పల్లెటూరు నుండి వచ్చిన అనేక మంది ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు వ్యవసాయం కలిగి ఉంటారు. అయితే మహబూబ్‌నగర్ సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి మాత్రం వ్యవసాయం అంటే ఆయనకు ప్రాణం. పశుపోషన అంటే అభిమానం. రైతులు అంటే మరింత మమకారం. ఎంపిగా ఎంతో బిజీ ఉన్నప్పటికిని తీరిక దొరికినప్పుడల్లా మన్నె శ్రీనివాస్ రెడ్డి తన సొంత గ్రామం నవాబ్‌పేట మండలం, గురుకుంటకు రావల్సిందే. ఇక్కడ ఆయనకు ఉన్న పొలంలో వ్యవసాయం ఎలా సాగు జరుగుతుంది. మూగ జీవాలైన పశువుల పెంపకం ఎలా ఉంది అనేది ఆరా తీస్తే తప్ప ఆయన మనసుకు కుదుట పడదు. అయితే వ్యక్తిగత జీవితం ఎలా ఉన్నా ఒక రాజకీయ నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి ప్రజల్లో మంచి పేరుంది. వివాద రహితుడుగా అందరిని కలుపుకొని పోయి మహబూబ్‌నగర్ అభివృద్ధిపై దృష్టిపెట్టి కృషి చేస్తున్న మన్నె ప్రస్తుతం బిఆర్‌యస్ అభ్యర్థిగా మరోసారి లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులకు ధీటుగా ఆయన ఎన్నికల సమర శంఖం పూరించారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికల ప్రచారంలో తలమునకలైయ్యారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వ హయాంలో అమలు చేస్తున్న రైతు బంధు, రైతు భీమా, దళిత బంధు, ఋణమాఫీ వంటి పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బిజెపిలు స్థానికతపై ఎవరికి వారే గొప్పలు చెప్పుకుంటుండగా ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి పక్కా లోకల్ అయిన ఎలాంటి హంగు ఆర్భాటాలు చేయకుండా సైలెంట్‌గా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇటు బిఆర్‌యస్ పార్టీ అగ్ర నాయకులకు, అటు నియోజకవర్గ ప్రజలకు మరో ప్రక్క టిఆర్‌యస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అందుబాటులో ఉండి ప్రచారంలో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళు _న్నారు. ఎన్నికలు వచ్చినా రాకున్నా మన్నె శ్రీనివాస్ రెడ్డి మాత్రం ఒక బాద్యత గల ప్రజా ప్రతినిధిగా తమ సొంత కంపెని అయిన యంఎస్‌యన్ ద్వారా స్థానికంగా నిరుద్యోగ యువతి, యువకులకు



ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు. దీంతో ఈ పరిశ్రమలో పనిచేస్తున్న అనేక మంది కార్మికుల కుటుంబాలు కూడా మన్నె శ్రీనివాస్ రెడ్డి అంటే ఎంతో అభిమానిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన బిఆర్‌యస్ రోడ్‌షోకు వేలాదిమంది తరలిరావడం, మాజీ సిఎం కెసిఆర్‌కు జెజెలు పలుకడంతో రోడ్‌షో విజయవంతం అయింది. మన్నె శ్రీనివాస్‌రెడ్డిని బలపరచాలని కెసిఆర్ దారి పొడువున ప్రజలకు అభివాదం చేస్తూ విన్నవించడంతో ప్రజలనుండి మంచి స్పందన లభించింది. దీంతో గులాబి నేతల్లో రెట్టింపు ఉత్సాహం పెరిగింది. ఈ కార్యక్రమం తర్వాత పార్టీ క్యాడర్‌లో జ్యోష్ కన్పిస్తుంది. టిఆర్‌యస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి ఆయా ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ తాను మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికోసం కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ సరిహద్దు ప్రాంతం నారాయణపేటలో సైనిక్ స్కూల్ తిరిగి వచ్చేలా కృషి చేస్తాను అన్నారు. ప్రతి జిల్లాకు నవోదయ పాఠశాల, ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరయ్యేలా పోరాడుతా. అప్పర్‌బద్ర, పోలవరం మాదిరిగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా సాధిస్తా అని హామి ఇస్తున్నారు. దేవుళ్ళు, గుళ్ళు, మతోన్మాదం ఎజెండాగా బిజెపి అభ్యర్థి డికె అరుణ, అమలు సాధ్యంకాని గ్యారెంటీలు రైతులను ముంచిన కాంగ్రెస్ పార్టీలు మహబూబ్‌నగర్‌లో పోటీచేస్తున్నాయని ఈ ఇద్దరుల్లో తనకు ఎవ్వరు కూడా పోటీకాదన్నారు. కెసిఆర్ ప్రభుత్వాన్ని రైతులు, ప్రజలు గుర్తుచేసుకుంటూ ఈ ఎన్నికల్లో బిఆర్‌యస్ వంక మొగ్గుచూపిస్తున్నారు. ప్రజల ఆశీస్సులతో ఈ ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీతో తాను గెలుస్తాను అని మన్నె శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. **బిజెపి జేబు సంస్థలుగా దర్యాప్తు సంస్థలు :** రాజకీయంగా ఎదురుకోలేక బిజెపి పార్టీ కేంద్ర దర్యాప్తు సంస్థలను ఎన్నికల సమయంలో తమ జేబు సంస్థలుగా వాడుకుంటుందని మహబూబ్‌నగర్ బిఆర్‌యస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. వాస్తవానికి నిస్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఈడి, ఐటి, సిబిఐ వంటి సంస్థలు ప్రధాని మోడీ కనుసన్నల్లో పనిచేస్తున్నాయని విమర్శించారు. రాజకీయ ప్రత్యర్థులపై ఈ సంస్థలను ఉసిగొల్పడం ద్వారా నయానో, భయానో పెద్ద పెద్ద నాయకులను అరెస్టులు చేయించి, లేదా లొంగదీసుకొని వేదింపులకు గురి చేయడం ద్వారా బిజెపి పార్టీ రాజకీయ లబ్ది పొందాలని చూడడం సిగ్గుచేటు అని మన్నె విమర్శించారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
29 ఏప్రిల్ 2024

## ప్రధాని నరేంద్ర మోడీతో దేశం మరింత అభివృద్ధి








**కౌకుంట్ల మేజర్ న్యూస్:** నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని అయితే మన దేశం సురక్షితంగా ఉండి, మరింత అభివృద్ధి చెందుతుందని కౌకుంట్ల మండలంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, లోక్ సభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహబూబ్నగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌకుంట్ల బిజెపి నాయకులు రవీందర్ రెడ్డి, నాగరాజు, అనిల్ యాదవ్, గుముడాల రఘు, శ్రీనివాస్ రెడ్డి, వడ్ల బాలరాజ్, గుమ్మడాల శీను,శివ చారి, కోట్ల శ్రీను, బడుగుల రాజు,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన కావాలి బుచ్చన్న సత్తెమ్మ దంపతుల కుమారుడు కావలి రాము యాదవ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు అమీర్ అక్బర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, రవీందర్ రెడ్డి ,శేఖర్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ ఏరియాలో వీధిలైట్లు సమస్యను పరిష్కరించండి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** రైల్వే స్టేషన్ ఏరియాలో వాటర్ ప్లాంట్ దగ్గర అందుబాటులో రోడ్డుపై ఉన్నటువంటి వీధిలైట్లు గత వారం రోజులుగా మిల్క్ మిల్క్ మంటూ పడటం లేదు. అనీ అక్కడే ఉన్నటువంటి కాలనీవాసులు గ్రామ ప్రజలు. గ్రామపంచాయతీ ఈవో సిబ్బందికి తెలియజేసిన పట్టించుకోవడం లేదంటూ తెలియజేస్తున్నారు. కావున వెంటనే విద్యుత్ అధికారులు లేదా గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకునే సమస్యను పరిష్కరించాలంటూ వినవించుకొని కాలనీవాసులు గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.

## మానవపాడులో ఓపెన్ టు అల్ వాలీబాల్ పోటీలు

**మానవపాడు మేజర్ న్యూస్ :** ఈదమ్మ దేవర పండుగను పురస్కరించుకుని మానవపాడు మండల కేంద్రంలోని వాలీబాల్ ఓపెన్ టు ఆల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు వాలీబాల్ నిర్వాహకులు తెలిపారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వాలీబాల్ గ్రౌండ్ లో ఈ క్రీడలను సోమవారం మంగళవారం నాడు నిర్వహిస్తున్నామని తెలిపారు. మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండో బహుమతి 60 వేలు, మూడో బహుమతి 40 వేలు, నాల్గవ బహుమతి 25 వేలుగా ప్రకటించామని గెలుపొందిన క్రీడాకారులకు ఈ బహుమతులు అందజేస్తామని తెలిపారు. జట్టు ఎంపికలకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని నిర్వాహకులు తెలిపారు.

# ప్రజల చెంతకు కాంగ్రెస్ పార్టీ ఐదు న్యాయాల గ్యారెంటీ పత్రం

- గడపగడపకు చేర్చడంలో జాతీయస్థాయిలో మొదటి స్థానం నిలిచిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్
- నేషనల్ యూత్ కాంగ్రెస్ డోర్ టు డోర్ ఓటిపి డాష్ బోర్డులో టాప్ ర్యాంక్ రావడం పట్ల నల్లమలలో హర్షాతిరేకం
- మల్లు రవి గెలుపు కోసం ఉత్సాహంతో మండల యూత్ కాంగ్రెస్ పల్లెల్లో ప్రచారం
- మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్



**లింగాల ,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా రూపొందించి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా అమలు చేయడానికి చేపట్టిన ఐదు న్యాయాల గ్యారెంటీ పత్రం గడపగడపకు చేర్చడంలో తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూలు జిల్లా లింగాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ నిర్విరామ కృషి ఫలితంగా జాతీయస్థాయిలోనే మొదటి స్థానం పొందడంతో నల్లమల ప్రాంతం కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ పెరిగింది. నేషనల్ యూత్ కాంగ్రెస్ డోర్ టు డోర్ ఓటిపి డాష్ బోర్డు వెల్లడించిన ఫలితాల్లో టాప్ టెన్ లో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ప్రోత్సాహం, ఆశీస్సులతో డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ విశేష కృషితో తెలంగాణ రాష్ట్రం టాప్ గా నిలిచిందని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ తెలిపారు. ఆదివారం ఇంటింటికి ఐదు న్యాయాల గ్యారెంటీ పత్రాల ఓటిపి ప్రక్రియ లింగాలలో ముమ్మరంగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు న్యాయాల గ్యారెంటీ పత్రంలో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఆరు పక్క హామీలు ప్రజల చెంతకు చేర్చడంలో మీరు కనబరిచిన నిబద్ధత, కార్యదర్శనీకత వల్ల మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల జాతీయస్థాయిలోనే ఓటిపి నమోదులో తొలి స్థానం నిలవడం ప్రశంసనీయమని తనను ప్రోత్సహిస్తూ జాతీయస్థాయి నాయకులు నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రశంసించం ఎంతో గౌరవంగా తన బాధ్యత మరింత పెంచేదిగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జనాకర్షణ పథకాలకు గ్రామీణులలో విశేష స్పందన వల్ల రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు తథ్యమని ఆయన పేర్కొన్నారు.నేషనల్ యూత్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ప్రోత్సాహము, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు అండదండలతో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ యువత ప్రోత్సాహంతో క్షేత్రస్థాయిలో గడపగడపకు తిరుగుతూ యూత్ కాంగ్రెస్ ప్రతిష్టకు, కాంగ్రెస్ ఐదు న్యాయాల పక్క హామీ గూర్చి గ్రామీణులకు అవగాహన కల్పిస్తూ 65 రోజుల తన కష్టానికి తగ్గ ఫలితం పొందడ పట్ల జాతీయస్థాయిలో నల్లమల ప్రాంతానికి పేరు రావడం గర్వంగా ఉందని అన్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తన నేతృత్వంలో ప్రణాళిక బద్ధంగా చేసిన టీం వర్క్ ఫలితంగా ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. జాతీయస్థాయిలో మొదటిన స్థానం నిలవడం తన బాధ్యతను మరింత పెంచిందని ఈ ఓటిపి ప్రక్రియ మే నెలాఖరు వరకు సాగుతుందన్నారు. దేశానికి మార్గదర్శకులు అయినా యువతను సమీకరించి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం గడప గడపకు తిరుగుతూ ముమ్మరంగా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా పాలనలోనే బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పక్కాగా అమలుపరచుందని, పేదరిక నిర్మూలన, దేశ సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మల్లు రవిని గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యువత కోరుతూ మండలంలో ప్రచారం నిర్వహిస్తున్నారు.

## నిత్యాన్నదనానికి విరాళం అందజేత



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలోనీ ఉమామహేశ్వర దేవస్థానాన్ని అచ్చంపేట వాస్తవ్యులు కీర్తిశేషులు పుట్ట శ్రీపతి. ప్రజావతి కుమారులు దర్శించుకున్నారు దేవస్థానం గతంలో కంటే చాలా అభివృద్ధి చెందిందని భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేశారని ఎలాంటి ఇబ్బంది లేకుండా రూముల సౌకర్యం పార్కింగ్ షెడ్ సీసీ కెమెరాలు ఆలయ ప్రాంగణం ఆహ్లాదకరంగా అభివృద్ధి చేశారని అభివృద్ధిలో భాగంగా మేము సైతం అంటూ ముందుకు వచ్చి తల్లితండ్రుల జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమానికి 25,116 వేల రూపాయలు ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్ కి అందజేశారు కార్యక్రమంలో ఈవో శ్రీనివాసులు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండలకు మూగ జీవాలు విలవిల





**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** సూర్యుడు ప్రతాపంతో ఎండలు దంచి కొడుతున్నాయి. దీంతో జనాలు అల్లాడిపోతున్నారు. ఎండ వేడిమి కి ఉదయం 10 నుంచి సాయంత్రం 5:00 దాటిన తర్వాత కూడా ఇంట్లో నుంచి బయటికి రావడానికి ప్రజలు జంకుతున్నారు. కాగా మూగ జీవుల పరిస్థితి మరి అధ్వానంగా తయారయింది. ఎండ దెబ్బకు కుక్కలు పక్షులు రకరకాల మృగ జీవులు తాగడానికి నీళ్ల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. నీడ కోసం ఇంటి ఆవరణలోని చల్లని ప్రదేశాలను ఆశ్రయిస్తున్నాయి. ఇండ్ల ముందు నీటిని ఉంచి మూగజీవాల దాహాన్ని తీర్చవలసిన అవసరం మనకు ఎంతైనా ఉంది. ఉండవెల్లి మండల పరిధిలోని జోగులాంబ రైల్వే స్టేషన్ లో వానరవీరులు నీటి కోసం ప్రయాణికుల బాటిలను గుంజుకొని త్రాగడానికి నానాక అవస్థలు పడుతూ దాహాన్ని తీర్చుకుంటున్నా. మేజర్ న్యూస్ కెమెరాకు చిక్కిన దృశ్యాలు.

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీగా పోటీ చేస్తున్న మల్లురవి

## - గెలుపు కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలి



**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 5 గ్యారం టిల మేనిఫేస్టో కార్డులను అందజేసిన జెడ్పీ చైర్ పర్స్ న్ గద్వాల నియోజక వర్గ ఇన్చార్జి సరిత తిరుపత య్య చేతుల మీదుగా 6వ వార్డ్ ఇన్చార్జి యం .సి . నందు తీసుకో వడం జరిగింది. అనంతరం సరిత తిరుపత య్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధి కారంలో ఉంది కాబట్టి అలాగే కేంద్ర రాజకీయాల లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి రావాలంటే ఈ 5 గ్యారింటి లను ప్రజలకు మరియు ప్రతి ఓటరుకు తెలిసే విధంగా వార్డ్ ఇన్చార్జి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వివరించి మల్లురవి ఎంపీ పదవి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు నడువల్సిందిగా కోరడం జరిగింది. 29/04/24 నుండి 6వార్డులో ఇంటింటికీ ప్రచారం ఉంటుంది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు. రవి, తిమ్మోజీ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కాలి బూడిదైనా ఈతవనం





**మాగనూరు, మేజర్ న్యూస్:** మాగనూరు మండల పరిధిలోని భైరంపల్లి, నేరడగం శివారులో ఈత వనం కాలి బూడిదైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ ఘటనపై భైరంపల్లి గీత కార్మికులు నారాయణపేట అబ్కారీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. కల్లు అమ్మకం మీద ఆధారపడి జీవిస్తున్న వారు రోడ్డున పడే అవకాశం ఉందని అన్నారు. చాలామంది గౌడ కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని కొన్ని రోజుల క్రితం ఇలాగే నిప్పుపెట్టగా అప్రమత్తమై మంటలను ఆర్పిన కొన్ని కొన్ని చెట్లను మాత్రమే కాపాడమని పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు ఇలా చేశారన్నారు. బాధ్యులను శిక్షించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలి ● సమన్వయ కమిటీలతో సమిష్టిగా ముందుకెళ్తాం ● పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు బండారి రవీందర్



సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28)ః కొట్లాడి తెచ్చుకున్న స్వరాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలన్నా, పార్లమెంట్లో తెలంగాణ వాణి వినిపించాలన్నా జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుంటే అభివృద్ధి సాధ్యమవుతుందని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, పార్టీ నగర అధ్యక్షుడు బండారి రవీందర్ లు అన్నారు. బీఆర్ఎస్ నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా మేడిపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఒకటవ డివిజన్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు అనుబంధ విభాగాలకు అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ దీక్షతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడమే గాకుండా పదేళ్ళ పాలనలో తెలంగాణ దశ, దిశ మార్చి ప్రగతి పథంలో పయనింపజేశారన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఆశ్రేణులంతా సమిష్టిగా పని చేయాలని కోరారు. డివిజన్ కమిటీ ఎన్నిక అనంతరం పార్టీ మల్కాజిగిరి లోక్ సభ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి సమావేశంలో పాల్గొని ఎన్నికైన సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలకు ధీటుగా ప్రచారం నిర్వహించి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. అనంతరం మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు బండారి రవీందర్ ఆధ్వర్యంలో పలువురు పార్టీ కార్పొరేటర్లతో కలిసి వివిధ డివిజన్లలో పార్టీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.



**1వ డివిజన్ అధ్యక్షునిగా ఆంజనేయులు**

మొదటి డివిజన్ అధ్యక్షునిగా కె. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా జి. గోపాల్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులుగా అక్షిత్ యాదవ్, రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా రామకృష్ణ ఎస్టీ సెల్ అధ్యక్షునిగా రామ్ నాయక్, సలహాదారులుగా చిరంజీవులు, రమణా రెడ్డిలు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులు మట్లాడుతూ కలిసికట్టుగా ఐకమత్యంతో పని చేస్తూ మల్కాజిగిరి లోక్సభ నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా కృషి చేస్తామన్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ మేయర్ వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు రవీందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పార్టీ నగర మహిళ అధ్యక్షురాలు నిర్మల, నాయకులు మనోరంజన్ రెడ్డి, శ్యామల సాయిలు, పన్నాబాయ్, ప్రశాంత్ కుమార్, నర్సింహ, కైసర్, వెంకన్న డివిజన్ కాలనీల సభ్యులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగురవేద్దాం..

## జిల్లా యువజన నాయకులు కాసాని వీరేశం



సమావేశంలో మాట్లాడుతున్న కాసాని వీరేశం

పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 28)ః కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం నోటికొచ్చిన హామీలను ఇచ్చారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కాసాని వీరేశం అన్నారు. మండల పరిధిలోని మన్నెగూడ గ్రామంలో వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారకార్యాచరణపై సమావేశమైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకత మొదలైందని అన్నారు. అధికారంలోకి రావడానికి ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ఇప్పుడు మాట మారుస్తున్నారని మండిపడ్డారు. పార్టీ మారేవారికి ప్రజలే బుద్ధి చెప్పాలని అన్నారు. అక్రమాలకు పాల్పడేందుకే నాయకులు పార్టీ మారుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం సీనియర్ నాయకులు అజీమ్ భాయ్, వెంకటయ్య, ధనంజయ్, ఖదీర్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



హస్నాబాద్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28): మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఆదివారం కొడంగల్ మండలంలోని హస్నాబాద్ గ్రామంలో ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, పీఏసీఎస్ చైర్మన్ కే.శివకుమార్‌గుప్త, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి రాజేందర్, భీములు, మల్లు, భాస్కర్, సయ్యద్ మునీర్ తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటేయాలని ఓటర్లతో అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలతో మంచి పోషకాహారంతో పాటు ఆట పాటలతో చదువులు – సిడిపిఓ స్వాతి



విద్యార్థులతో సిడిపిఓ, సిబ్బంది.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 28) : అంగన్‌వాడీ కేంద్రాలతో పిల్లలకు మంచి పోషకాహారం ఇవ్వడంతో పాటు ఆటలు పాటలతో చదువు నేర్పించడం జరుగుతుందని సిడిపిఓ డి.స్వాతి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామ పంచాయతీ కార్యలయం ఆవరణలోని అంగన్ వాడీ కేంద్రంలో శనివారం టీచర్ ఏ.రజిని ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొని స్వాతి మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలలోని పిల్లలకు అన్ని రంగాలలో నైపుణ్యత పెంపొందిస్తున్నామని, పిల్లలు ఆరోగ్యంగా ఉండే విధంగా క్రమం తప్పకుండా పోషకాహారం అందివ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పిల్లలకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఎన్.సంధ్యారాణి, అంగన్ వాడీ టీచర్లు ఎస్.సరస్వతి, జి.ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



ఉడిమేశ్వరంలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28): మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఆదివారం కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటేసి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కే.శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



పాత కొడంగల్ తండాలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28): మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం పాత కొడంగల్ తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటేసి చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనునాయక్, సుబ్బయ్యనాయక్, సంప్లానాయక్, వర్థ్య గోపాల్‌నాయక్, వాల్యానాయక్, రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కా సాత్ సబ్ కా వికాష్ అబ్ కీ బార్ మోడీ సర్కార్




దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 28)ః

దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో 12వ భూత్‌లో బిజెపి కార్యకర్తలు ఇంటి ఇంటీ ప్రచారం చేశారు. ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దేశం అభివృద్ధి అవినీతి రహిత దేశంగా ముందుకు పోతు ప్రపంచ దేశాలు మన వైపు చాటిచెప్పుతున్నా మోడి అని అన్నారు. ఈ కార్యక్రమంలో 12భూత్ అధ్యక్షులు ముద్దంనర్సిహ, 13 భూత్ అధ్యక్షులు కుమ్మరి చిన్నయ్య, బొగం అంజనేయులు, ముద్దంమల్లేష్, నిదురం హన్మయ్య, బంక్క మహేష్, చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 28))ః మండలోని చెల్లాపూర్ ఈర్లపల్లి ఫీడర్ మెంటేనేజ్ వర్క్సలో భాగంగా సోమవారం 9గంటలనుండి 10గంటలవరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మహిపాల్ తెలిపారు ఇందుకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించలాని అయన కోరారు.

### పుట్టుచీర పుట్టు పంచె కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామ ప్రస్తుత మాజీ సర్పంచ్ మేరెడ్డి సరిత తిరుపతి రెడ్డిల కుమార్తె శ్రీహిత రెడ్డి, పుట్టు చీర, కుమారుడు నిక్షిత్ రెడ్డి పుట్టు పంచె కార్యక్రమానికి ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శారదా రెడ్డి దంపతులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దంపతులతో ఫోటోలు దిగుతు కాసేపు సందడి చేశారు. కార్యక్రమంలో వనపర్తి, పెద్దమందడి, ఖిల్లా ఘనపురం, పెబ్బేరు, గోపాల్ పేట, కొత్తకోట మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వ్యాపార సముదాయాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏషియన్ పెయింట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారుతి దుకాణం యజమాని సంతోష్ ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మన్నెంకొండ, రంగాపురం రామచంద్రారెడ్డి, గోపాల్పేట మాజీ ఎంపీపీ సత్యశీల రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నూతన గృహప్రవేశం, పుట్టు చీర కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 6వ వార్డుకు చెందిన గోపీ నాయక్ గృహప్రవేశం కూతురు పుట్టు చీర ఫంక్షన్ కార్యక్రమానికి ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ముందుగా సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు ఎమ్మెల్యే స్వీకరించారు. అనంతరం పుట్టుచీర కార్యక్రమానికి హాజరై చిన్నారి ప్రత్యూషను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మన్నెంకొండ, రంగాపురం రామచంద్రారెడ్డి, చీకరుచెట్టు తండా మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, కోడేరు మాజీ జడ్పిటిసి బక్కీ రామ్ నాయక్, తెల్ల రాళ్లపల్లి మాజీ సర్పంచ్ వాళ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలో మెరిసిన క్రీడాకారుడు బసంత్

**మక్తల్, మేజర్ న్యూస్:** ఈ నెల 28 వ తేదీన సూర్యాపేట జిల్లాలో జరిగిన 3 వ మిడిల్ %డ% లాంగ్ డిస్టెన్స్ ఛాంపియన్ షిప్ పోటీలో అండర్ 14 ఇయర్స్ బాయ్స్ 600 మీటర్ల పరుగు పందెంలో ఈనాడు లక్ష్య అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ మక్తల్ క్రీడాకారుడు బసంత్ బంగారు సాధించినట్లు కోచ్ జగదీష్ తెలిపారు.పతకం సాధించిన క్రీడాకారుడుకి



తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపని గారి చేతుల మీదుగా పతకం అందించడం జరిగింది మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి , గవినోళ్ల గోపాల్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, డి.వై.యస్.ఓ వెంకటేష్ మరియు క్రీడాభిమానులు అభినందనలు తెలియజేశారు.

# ఆగస్టు 15 నాటికి రుణమాఫీ అమలు చేస్తాం



**- ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేయాలి**
**- ఆయా గ్రామాల నాయకులను కాంగ్రెస్ లో చేరిక - దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్**



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని, ఆగస్టు 15 నాటికి రైతుల రుణమాఫీని అమలు చేసి తీరుతామని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. కౌకుంట్ల మండల కేంద్రంలోని అప్పంపల్లి, పేరూర్, కౌకుంట్ల, గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి నీ గెలిపించుకునేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాల ప్రజల బ్రతుకులు బాగుపడతాయని తెలిపారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త బూత్ స్థాయిలో కష్టపడి పార్టీని గల్లీ నుంచి ఢిల్లీ వరకు మళ్ళీ అధికారంలోకి తీసుకురావాలని ఆయన సూచించారు. బిజెపి ఎన్ని ఎత్తులు జిత్తులు వేసిన జనం నమ్మరాదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్





గ్యారంటీలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గ్యారంటీలే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు శ్రీరామ రక్షగా పనిచేస్తాయన్నారు. మోడీ, కెసిఆర్, గాలి పాలమూరులో పని చేయదనే విషయాన్ని ఇంటింటా ప్రచారం చేయాలన్నారు. అదేవిధంగా కేంద్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన బిఆర్ఎస్, పార్టీలు పాలమూరు జిల్లాకు అన్యాయం చేశారన్నారు. ఇప్పుడు పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినందుకు మన జిల్లాకు అభివృద్ధి పథంలో నడిపిస్తారని చెప్పారు. పాలమూరు ఎంపీగా వంశీచంద్ రెడ్డి ని గెలిపించుకుని సీఎంకు బహుమతిగా ఇద్దామని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ ఎన్నికల తర్వాత కౌకుంట్ల మండలానికి అత్యధిక ఇండ్లను కేటాయిస్తానని హామీ ఇచ్చిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి.ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలనే ప్రచారాన్ని ముమ్మరం చేయాలని కోరారు. ఆయా గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన నాయకులను కాంగ్రెస్ లో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కిషన్ రావు, పేరూరు మాజీ సర్పంచ్ చమన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, ప్రభు, ఆంజనేయులు, రవి సాగర్, ముచ్చింతల గోవర్ధన్ రెడ్డి, రాజోలి నరేష్, పుట్టపల్లి బాబు, పుట్ట నాగరాజు, శేఖర్ ,ఇస్రంపల్లి సలాం రసూల్, మరియు అప్పంపల్లి ,పేరూరు పుట్టపల్లి, రాజోలి, ఇస్రంపల్లి,కౌకుంట్ల, గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శనివారం నుంచి మూఢం

**- శుక్ర మౌఢ్యమి 73, గురు మౌఢ్యమి 27 రోజులు, శుభకార్యాలకు 3 నెలలు విరామం...**

నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ : ఇప్పటి వరకూ జోరుగా సాగిన వివాహాది శుభకార్యాలకు మళ్లీ మూడు నెలల పాటు విరామం పడింది. శనివారం నుంచి మూఢం (మౌఢ్యమి) ప్రారంభమైంది. దీంతో శుభకార్యాలకు ముహూర్తాలు ఉండవు. మంచి ముహూర్తాల కోసం మూడు నెలల పాటు ఆగాల్సిందేనని పండితులు చెబుతున్నారు. గురు, శుక్ర గ్రహాలు శుభ గ్రహాలు. ఈ గ్రహాల పేరుతో మూఢం వస్తే శుభకార్యాలకు దూరంగా ఉండాలని పండితులు చెబుతారు.శుక్ర మౌఢ్యమి ఎప్పుడంటే..చైత్ర బహుళ చవితి అంటే.. శనివారం తెల్లవారుజా మున 4.40 గంటలకు శుక్ర మూఢం ప్రారంభమైంది. తిరిగి ఆషాఢ శుక్ల విదియ ఆదివారం అంటే జూలై 7వ తేదీ తెల్లవారుజామున 4 గంటలకు ముగుస్తుంది. మొత్తం 73 రోజుల పాటు ఈ మూఢం కొనసాగుతుంది. 7 నుంచి గురు మౌఢ్యమి : గురు మౌఢ్యమి మే 7వ తేదీ మధ్యాహ్నం 1.30 గంట లకు ప్రారంభమై, జూన్ 2వ తేదీన తెల్లవారుజామున 2.30 గంటల వరకూ కొనసాగుతుంది. మొత్తం 27 రోజుల పాటు గురు మౌఢ్యమి ఉంటుంది. చేయకూడనివి.. మూఢంలో శుభ గ్రహాలు బలహీనంగా ఉంటాయ ని, కనుక వివాహాది శుభకార్యాలు చేయరాదని పండితులు చెబుతారు. ప్రధానంగా లగ్న పత్రికలు రాసుకోవడం, వివాహానికి సంబంధించిన విష యాలు మాట్లాడటం, ఉపనయనాలు చేయరాదు. పుట్టు వెంట్రుకలు తీయరాదు. నూతన గృహ ప్రవే శాలు, శంకుస్థాపనలు, విగ్రహ ప్రతిష్ఠలు, వ్రతాల వంటివి చేయరాదు. నూతన వధువు అత్తారింటికి వెళ్లకూడదు. ముక్కు పుడకలు కుట్టించుకోరాదు. బావులు, చెరువులు తవ్వరాదు. ఇళ్లు మారరాదు. ఇవి చేయవచ్చు... అన్నప్రాశన, ప్రయాణాలు, ఇంటి మరమ్మతులు, భూములు అమ్మడం, కొనడం, అగ్రిమెంట్లు చేయ వచ్చు. ఉద్యోగాల్లో చేరవచ్చు. విదేశీ విద్యకు వెళ్ల వచ్చు. జన్మ, నామ నక్షత్రం ప్రకారం నూతన వాహనాలు కొనవచ్చు. జాతకాలు రాయించుకో వచ్చు. నవగ్రహ శాంతులు, సీమంతం, నామకర ణాలు, హెూమాలు, నక్షత్ర శాంతులు, జపం, ఉత్స వాలు, దుస్తులు కొనడం చేయవచ్చు అని పండితులు చెబుతున్నారు.

# మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి పర్యటన

**- నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు**
**- పార్లమెంట్ ఎన్నికల సమావేశం హామీ ఇచ్చిన మంత్రి జూపల్లి**



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** చిన్నం బావి మండలంలోని చిన్నమారుర్ వెల్టూర్,చెల్లేపాడు,అయ్యవారి పల్లి,కొప్పునూరు మరియు పెద్ద మారూర్ గ్రామాలలో నేడు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు.ఆయా గ్రామాల ప్రజలతో సమావేశమై గ్రామ సమస్యల గురించి,ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఇల్లు లేని మహిళలు మంత్రి దృష్టికి వారి సమస్యలు తీసుకురాగా గతంలో కెసిఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం లు నిర్మిస్తామని మోసం చేశారని కానీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని వారు తెలియజేశారు..పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రతి గ్రామానికి నేనే స్వయంగా వస్తానని నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ కూడా చేస్తామని గ్రామ ప్రజలకు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని ప్రతి ఒక్కరూ మే 13 న జరిగే ఎన్నికలో చేతి గుర్తుపై ఓటు వేసి మల్లురవిగారిని నీ పార్లమెంట్ కి పంపాలని ప్రజలను కోరారు. అనంతరం అయ్యవారి పల్లి గ్రామ%శీ%లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి పార్లమెంట్ ఎన్నికలో ఎలా దుసుకపోవలో దిశ నిర్దేశం చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కల్యాణ్ కుమార్, మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, రాంచద్రరెడ్డి, సాగర్ రావు, కృష్ణ ప్రసాద్, బీచుపల్లి యాదవ్, ఈదన్న యాదవ్, రంజిత్ కుమార్, తేజ రెడ్డి,బగ్గరి నరసింహ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపిని ఓడించి ఇండియా కూటమిని గెలిపించండి

**- ఐసిఈయు రాష్ట్ర కార్యదర్శి జీ తిరుపతయ్య**



**పాలమూరు మేజర్ న్యూస్ :** కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపిని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని (ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ కార్పొరేషన్ యూనియన్) ఐసీఈయూ రాష్ట్ర కార్యదర్శి జీ తిరుపతయ్య పిలుపునిచ్చారు. ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన పార్లమెంటు ఎన్నికలు కార్మిక వర్గ కర్తవ్యం అనే అంశం పై జిల్లా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పదేళ్ల మోడీ కాలంలో కార్మిక చట్టాలన్నీ యాజమాన్యాలకు చుట్టాలుగా మారాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అప్ప చెప్పుదని ఆందోళన వ్యక్తం చేశారు. తమ హక్కుల కోసం పోరాడితే 750 మంది రైతులను పొట్టన పెట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల తరపున ప్రశ్నించే మేధావులు కళాకారులు,కవులను ఊపా చట్టం కింద జైలు పాలు చేసిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని స్వేచ్ఛను రాజ్యాంగాన్ని క్రమంగా నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి అధ్యక్షతన జరిగిన సదస్సులో సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, టి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, నాయకులు సత్యన్నా, చంద్రకాంత్ ,రాజ్ కుమార్, వరదగాలన్న, గోనెల రాములు, రామ్మోహన్రావు రాజేశ్వర్ అలివేల,చంద్రమ్మ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ఇండిపెండెంట్ ఎంపీ అభ్యర్థులు



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఇండిపెండెంట్ అభ్యర్థులు అబ్దుల్ రహీం, మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో యూనైటెడ్ ముస్లిం అడ్వయిజరీ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశం లో వారు మాట్లాడుతూ దేశం, జిల్లా అభివృద్ధి కోసం అడ్వయిజరీ ఫోరం విజ్ఞప్తి మేరకు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని ఫోరం ప్రతినిధులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కన్వీనర్ గులాం గౌస్, కోకన్వీనర్లు మీర్ షోయబ్ ఆలీ, హాజి సలీం, ముస్లిం సంఘాల ప్రతినిధులు అవద్ బిన్ బాహియాల్, ఎం.ఎ. మజీద్ పాల్గొన్నారు.

## పుట్టు చీర ,పుట్టు పంచ కార్యక్రమానికి హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని వెంకటగిరి గ్రామంలో బాల్ రేడ్డి – ప్రశాంతి, నాగిరెడ్డి–పుష్ప కుటుంబ సభ్యుల కూతురు కుమారుల పుట్టు పంచ పుట్టు చీర కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు ఎం రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, మరియు మాజీ ఎంపిటిసి వెంకట్ రెడ్డి, భీమ్ రెడ్డి, వెంకటన్న, రాంరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి , రాజు రెడ్డి,వెంకటగిరి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశాలు ఇచ్చినా తైబజార్ వసూలు

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల కేంద్రంలో తైబజార్ వసూలు చేయవద్దని ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి ప్రత్యేకంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది తైబజార్ డబ్బు వసూలు చేసిన విషయాన్ని పలువురు తప్పుబట్టారు.ఎంఎల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాలు పట్టించుకోని గ్రామ పంచాయతీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయంపై జిల్లా పంచాయతీ అధికారులు దృష్టి సారించి ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి ఆదేశాల ప్రకారం తైబజార్ వసూలు చేయవద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ఇంటింటికి ప్రచారం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలం లో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని, మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేయాలని కౌకుంట్ల మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు, మహిళలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

# గిరిజనుల సంక్షేమానికి పాటుపడింది కాంగ్రెస్ ప్రభుత్వాలే

### - కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** దేశంలో గిరిజనులు, ఆదివాసీల సంక్షేమానికి పాటుపడింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి . అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్లమెంట్ కేంద్ర కార్యాలయంలో ఆదివారం జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ విభాగం అధ్యక్షులు లింగంనాయక్ అధ్యక్షతన పార్లమెంటరీ బంజారా, ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనులను ఎస్టీజాబితాలో చేర్చి, రిజర్వేషన్లు కల్పించింది దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీయేనని గుర్తుచేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు జరుగుతున్నదని అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే దేశంలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. నేను తండాల్లో పర్యటించినప్పుడు ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్లే కనిపిస్తున్నాయని అన్నారు. పదేళ్లలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి చెప్పకుండా దేవుళ్ల పేరుమీద ఓట్లు అడుగుతున్నదని అన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. టీపీసీసీ ఆదివాసీ విభాగం చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం ఆదివాసీ, గిరిజనులకు చేసిందేమిలేదన్నారు. శ్రీరామ మందిరం ప్రతిష్టకు, పార్లమెంట్ భవన్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతని పిలవలేదన్నారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే లౌకికవాదానికి ప్రమాదం ఏర్పడుతుందన్నారు. ఈ ఎన్నికల్లో గిరిజనులు, ఆదివాసీలు అధిక సంఖ్యలో ఓట్లు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశం మొత్తం ఇప్పుడూ మన మహబూబ్నగర్ వైపే చూస్తున్నారని, అందుకే సీఎం రేవంత్ రెడ్డి గౌరవాన్ని పెంచేందుకు ఎంపీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు. ఏదో సెంటిమెంట్ తో మన జీవితాలకు తాకట్టు పెట్టకుండా, మన భవిష్యత్తు కోసం'కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ లు ఒబేదుల్లా కొత్వాల్, శ్రీకాంత్ గౌడ్, జిల్లా అధ్యక్షులు లింగంనాయక్, నాయకులు రఘునాయక్, శేఖర్ నాయక్, తులసిరాం, హరినాయక్, రవి నాయక్ తోపాటు అసెంబ్లీ, మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తుల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రముఖులు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వారి యొక్క స్మారకార్థం వారి శతజయంతి సందర్భంగా 100 రూపాయల కరెన్సీని ఆర్బీఐ ముద్రించారు, ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ పురపాలక సంఘం చైర్మన్ ఆనంద్ గౌడ్ తో కలిసి 100 రూపాయల ఎన్ టి ఆర్ కరెన్సీని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు కి ఇది నిజమైన నివాళి అని తెలుగు వారందరికీ ఇది గర్వకారణం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, వెంకటయ్య, మురళి, యాదయ్య, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో పట్టుబడిన రెండు లక్షల యాభై రెండు వేలు - ఎస్ఐ రాజశేఖర్



లోక్సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల భాగంగా పోలీసులు వాహనాల తనిఖీని ముమ్మరం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్ పోస్టు వద్ద ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. చారకొండలోని చెక్ పోస్ట్ వద్ద ద్విచక్ర వాహనంపై డి%శీ%డి నుండి చారకొండ మీదుగా దేవరకొండకు వెళ్తుండగా అతనిని ఆపి తనిఖీ చేయగా 2 లక్షల యాభై రెండు వేలు నగదు పట్టుబడిందని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు అతని వద్ద లేకపోవడంతో డబ్బును జిల్లా గ్రీవెన్స్ కమిటీకి పంపించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్ హరిలాలు, రేనయ్య లక్ష్మయ్య, ఉన్నారు.

## సుబాన్ చారి తల్లి మృతికి సంతాపం తెలిపిన ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన బీఆరెస్ నాయకులు మాజీ మైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ సుభాన్ చారి తల్లి మృతి చెందిన సంఘటన విషయం తెలుసుకున్న ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి హుటాహుటిన కాకర్ల పహాడ్ గ్రామానికి చేరుకుని సుభాన్ చారిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో యంపీపీ అనంతయ్య జడ్పీటీసీ రవిందర్ రెడ్డి పీఏసీఎస్ అధ్యక్షుడు మాడెమోని నర్సిములు వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి మాజీ చైర్మన్ గోపాల్ సంజీవ రెడ్డి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## 2004-05 పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో 2004-05 సంవత్సరంలో చదువుకున్న బ్యాచ్ కలుసుకుని వారి గత మధురస్మృతులు గుర్తు చేసుకున్నారు.తాము చదువుకునే రోజుల్లో పాఠశాలలో చేసిన చిలిపి చేష్టలు ఉపాధ్యాయులతో గడిచిన రోజులు గుర్తు చేశారు.ఏదిఏమైనా ఇన్ని రోజులు తర్వాత కలుసుకోవడం చాలా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం వల్ల ఆనందం కలుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వారికి చదువు సంస్కారం నేర్పిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో ఇందిరా కాలనీ, గాంధీనగర్, కాలనీలో ఆదివారం మూడవ రోజు మార్నింగ్ వాక్ లో భాగంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.... నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి కి మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుకు ఓటు వేసి, వేయించి కాంగ్రెస్ పార్టీని గెలిపించండి అని, భారతదేశ భవిష్యత్తు మారాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలని, ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కావొస్తుందన్నారు. ఆరోగ్య భీమా 10 లక్షల రూపాయలు , మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్ , 200 యూనిట్లు ఉచిత కరెంట్ , ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు , కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని, మిగిలిన పథకాలు త్వరలో అమలు చేస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అంటేనే ప్రజల వద్దకు పాలన అని, బిజెపి , బీఆర్ఎస్ పార్టీలను నమ్మవద్దని , నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మార్నింగ్ వాక్ లో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త వనపర్తి పట్టణ అధ్యక్షులు , మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ ,మున్సిపల్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ నెంబర్స్, మాజీ కౌన్సిలర్, ఎస్సీ, ఎస్టీ , బీసీ ,మైనార్టీ, మహిళ, మత్స్యకార, సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, సేవాదళ్, అన్ని వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

**-ఫహాద్ కన్స్ట్రక్షన్స్ కార్యాలయంను ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28) ఃస్వయం ఉపాధి రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఫహాద్ కన్స్ట్రక్షన్స్ కార్యాలయం ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి తనయుడు ఆర్యన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూసి సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ప్రజలను నాణ్యమైన సేవలందించి వారి మన్ననలు పొందాలన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణాలు చేపట్టేటప్పుడు నాణ్యత పాటించాలని నిర్వాహకులు సూచించారు. ఈకార్యక్రమంలో సివిల్



ఇంజనీర్ మహమ్మద్ ఫరీద్, తెలంగాణ సొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల జడ్పీటీసీ మాలతికృష్ణారెడ్డి, టీపీసీసీ క్యాంపెయినింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ జనార్దన్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీసర్పంచ్ మధుసూదన్‌గుప్తా, పడాల ప్రభాకర్, చేవెళ్ల ఎంపీటీసీ గుండాల రాములు, సోసైటీ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, టీపీసీసీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఆశ్వక్‌అలీ, వసీం, చేవెళ్ల నియోజకవర్గం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్‌పాషా, మహమ్మద్ రషీద్, మహమ్మద్ ఖాజాపాషా, మహ్మద్ నజీర్ పాషా తదితరులు ఉన్నారు.

# ప్రధానమంత్రి మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు బిజెపి పార్టీని గెలిపిస్తాయి

**శంకర్పల్లి మున్సిపల్ బిజెపి పార్టీ ఇన్చార్జ్ వాసుదేవ్**



శంకరపల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 29) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ అభివృఎద్ధి కార్యక్రమాలే బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకొస్తాయని శంకర్పల్లి మున్సిపల్ బిజెపి పార్టీ ఇన్చార్జి వాసుదేవ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో బిజెపి పార్టీ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎలాంటి అభివృఎద్ధి కార్యక్రమాలు చేసిందో ప్రజలకు తెలుసని అన్నారు. 60 సంవత్సరాలు చేయని అభివృఎద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత పది సంవత్సరాలు అభివృఎద్ధి చేసి చూపించారని అన్నారు. ప్రజలందరూ దేశాన్ని ప్రపంచంలో మొదటి స్థానంలో నిలబెట్టబోతున్న బిజెపి పార్టీ వైపే ఉన్నారని ఆయన తెలిపారు. రాబోయే చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్టీ నాయకులు వీరేందర్, బి జే వైఎం అధ్యక్షులు లోకేష్, కేశవ్, శ్రీనివాస్, హరి గౌడ్, శివ గౌడ్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది

**-పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రజలు ఆదరించాలి - కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి**



శంకరపల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 29) రాబోయే ప్రతి సంవత్సరాలు రాష్ట్రంలో మరియు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి మరియు వారి అనుచరులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసే అభివృఎద్ధి కార్యక్రమాలను చూసే ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. గత పాలకులల కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ, రాష్ట్రాన్ని అభివృఎద్ధి వైపు తీసుకెళ్తున్నారని అన్నారు. ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో పై ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీని నెరవేరుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని ఆయన అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శంకరమ్మ విట్టలయ్య, పద్మ భూపాల్ రెడ్డి, మల్లారెడ్డి మరియు యూత్ నాయకులు కాంత్ రెడ్డి, రమేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# రెస్టారెంట్ ప్రారంభించిన ప్రకాశ్ గౌడ్



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28)ః అందరికి అందుబాటులో ఉండే విధంగా చక్కటి ఆహారాన్ని అందించాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని సిని కొరియోగ్రఫి ఆని మాస్టర్ నూతనంగా అల్కాపూర్ మణికొండ లో నూతనంగా రెస్టారెంట్ ఏర్పాటుచేయగా ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామక్రిష్ణారెడ్డి, మల్లేష్, జయరాజ్ కుమార్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# చేవేళ్ళ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించండి

**నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి**



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 28): చేవేళ్ళ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీలో గెలిపించాలని నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయేపల్లి రాఘవేందర్‌రెడ్డి కోరారు. ఆదివారం ముఖ్యకార్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని అన్నారు,. వచ్చే పార్లమెంట్ ఎన్నికోల్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాని కోరారు, కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాదర్‌గుల్ విద్యాభారతీ విద్యాలయం ప్రారంభోత్సవం



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 28): విద్యాభారతి విద్యా విజ్ఞాన కేంద్రం( విబీవికే) ఇంటర్నేషనల్ పాఠశాలను ఆదివారం ఆర్‌ఎస్‌ఎస్ సర్ సంఘ చాలక్ మాన్యశ్రీ డాక్టర్. మోహన్‌జీ భగవత్ ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్, కాలనీ వాసులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# కిస్మత్‌పూర్‌లో ఉచిత అంబలి కేంద్రం ప్రారంభం




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28) : వేసవిలో అంబలిని తాగితే శరీరానికి చలువ చేసి ఆరోగ్యం బాగుంటుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ 18 వవార్డు కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్, కిస్మత్‌పూర్ మాజీ ఉప సర్పంచ్ శేఖర్ ముదిరాజ్, కిస్మత్‌పూర్ నివాసి హితేష్‌రావులు అన్నారు. కిస్మత్‌పూర్‌లో ఉచిత అంబలి కార్యక్రమాన్ని ఆదివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు, శరీరం డీ హైడ్రేడ్ కాకుండా నీటిని తాగాలన్నారు. దీంతో పాటు వీలైతే అంబలిని స్వీకరించాలన్నారు. కిస్మత్‌పూర్‌లో ఉచితంగా అంబలి పంపిణీ చేస్తున్నామని, ప్రజలు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, సాయినాథ్, చరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పని చేయాలి

## ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28):పార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు సైనికుల పని చేయాలని ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల యూత్ కాంగ్రెస్ సమావేశంకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందంటే యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ నాయకులు కీలక పాత్ర పోషించారని అన్నారు. గడిచిన ఎన్నికల్లో మనం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఏ విధంగా అయితే ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేయడం జరిగిందో ఇప్పుడు మనం దేశ వ్యాప్తంగా ప్రకటించిన 5 గ్యారెంటీ పథకాలతో పాటు మన పార్టీ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యువజన కాంగ్రెస్ పై ఉందని అన్నారు. పదేళ్ళ బి ఆర్ ఎస్, బిజెపి ప్రభుత్వాలలో దేశంలో నిరుద్యోగం పెరిగిందని విద్య వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని,మనం అధికారంలోకి వచ్చిన 100 రోజులోనే 30 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత మన కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. అలాగే మన తాండూర్ కు పక్కనే కొడంగల్ లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం తో మన అసెంబ్లీకి కూడా మేలు జరుగుతుందని మనం గ్రహించాలన్నారు. కెసిఆర్ అనే దొంగను ఇంటికి పంపించింది మనమే, త్వరలో నరేంద్ర మోడీ అనే గజదొంగ ను ఇంటికి పంపించేది కూడ మనమే అని మీరు గుర్తించుకోవాలన్నారు. యువజన కాంగ్రెస్ లో పని చేయడం వల్ల యువకులకు రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉంటుందని, రాజకీయంగా నైతిక విలువలు యూత్ కాంగ్రెస్‌లో పనిచేసే వారికి ఎక్కువగా ఉంటాయని, భవిష్యత్తులో ఎమ్మెల్యేగా మంచి భవిష్యత్తు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రాంమెహన్ ,కొనగాల మహేష్ కుమార్ పీసీసీ అధికార ప్రతినిధి తాండూరు ఎన్నికల ఇంచార్జ్, కృష్ణం రాజు చేవెళ్ల పార్లమెంట్ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీష్ కుమార్, కావాలి సంతోష్ నియోజకవర్గ అధ్యక్షులు, మరియు స్థానిక జడ్పీటిసి ధారసింగ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు శోభా రాణి గారితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి


పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న రామ్మోహన్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28):
కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని పిరంపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ఆధ్వర్యంలో ఆదివారం పరిగి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పార్టీ కడప ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు సరైన న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డీ, గిరిజన మోర్చా నాయకులు సాల్విడ్ విఠల్ నాయక్, విఠల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# హస్తం పేదల నేస్తం

- కార్పొరేట్ సంస్థలకే మోడీ ఎర్ర తివాచిలు పరిచారు
- దేశ సమగ్రత, అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ రావాలి
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్


కండువా కప్పి కాంగ్రెస్‌లో ఆహ్వానిస్తున్న డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28): హస్తం పేదల నేస్తమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేష న్ 14వ డివిజన్ కార్పొరేటర్ పాశ శశిరేఖ బుచ్చి యాదవ్, పార్టీ 25వ డివిజన్ నాయకులు రాజ్ కుమార్,సునీల్ ఆధ్వర్యంలో ఆదివారం పలువురు వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... మోడీ నేతృత్వంలో కొనసాగుతున్న బీజేపీ పాలనలో కార్పొరేట్ సంస్థలు బలోపేతం అయ్యాయి తప్పితే పేద వర్గాలు మరింత దిగజారి పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ అనుసరిస్తున్న విధానాలతో దేశంలోని పేదలు, రైతులు మరింత దిగజారి పోతున్నారని విమర్శించా రు. దేశ రక్షణకు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు తమ ప్రాణాలు పణంగా పెట్టారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఇచ్చిన వాగ్దానాలను అమలు పరుస్తూ అన్ని వర్గాలకు చేరువయ్యింద న్నారు. మల్కాజిగిరి లోకసభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకుని సీఎం రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని కోరారు.

నగర డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలను నిలువరించి కట్టడాలను తొలగించేలా అధికారులకు ఆదేశాలి స్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, పార్టీ నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పాశం రాజు -యాదవ్, మణిరాం నాయక్, లక్ష్మణ్, జయరాం తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

- బీజేపీలో చేరిన తాజా మాజీ సర్పంచులు
- చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కృషి చేయాలి
- మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం


బీజేపీలో చేరిన మాజీ సర్పంచులు.

నవాబుపేట్,మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28):చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సొంత మండలం నవాబుపేట్‌లో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది.బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ సర్పంచులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం సమక్షంలో బీజేపీలో చేరారు.ఈ సందర్భంగా రత్నం వారికి పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు.బీజేపీలో చేరిన వారిలో గేట్‌వనంపల్లి మాజీ సర్పంచ్ రత్నం,కడిచెర్ల మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, మాదారం మాజీ సర్పంచ్ అంజయ్య,పూలపల్లి మాజీ సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, కేశవపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి,వట్టిమీనంపల్లి మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి,పూలమాడ మాజీ సర్పంచ్ సుభాన్‌రెడ్డిలు ఉన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రత్నం పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి,మల్లేశం, అసెంబ్లీ నాయకులు మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# జోరుగా కొనసాగుతున్న బిజెపి నాయకుల ప్రచారం



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28):చేవెళ్ల బిజెపి పార్లమెంటు అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా కుల్కచర్ల మండలంలో బిజెపి నాయకుల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఆదివారం మండల పరిధిలోని అల్లాపూర్, అల్లాపూర్ తండాలో మండల అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు సరైన న్యాయం జరగాలంటే బిజెపితోనే సాధ్యమవుతుందని చెప్పారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం ఆర్థిక పురోగతిని సాధించిందని అన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ హనుమంతు, సీనియర్ నాయకులు మోనాచారి, బిచ్చన్న, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన భీమయ్య, మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, అల్లాపూర్ బిజెపి నాయకులు బోయ బుగ్గయ్య, బోయ వెంకటయ్య, రాతికింది రాజు, యువ నాయకులు పోమాల నరేష్, పోమాల వెంకటేష్, ఉప్పరి శంకర్, అల్లాపూర్ హుసున్య నాయక్, దుముష నవీన్, బోయిని శేఖర్, పోమాల లక్ష్మణ్,సందని బంధయ్య, సందని అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న నవాబుపేట మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్



నవాబుపేట్,మేజర్‌న్యూస్( ఏప్రిల్ 28 ): మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట నాయకులు ఆనందం, కైసర్, వెంకటేష్ ,పాండురంగం, శ్రీనివాస్ ,మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు పీ యూ లో జాబ్ మేళా

**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** నేడు పాలమూరు యూనివర్సిటీ సెమినార్ హల్ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పనా అధికారి డా అర్జున్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.జాబ్ మేళా హెటిరో ఫార్మా కంపెనీ నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు ఇటీవల పీజీ కెమిస్ట్రీ, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ,బి ఫార్మసీ, ఎం ఫార్మసీ పూర్తి చేసిన విద్యార్థులు, చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు హాజరు కావొచ్చునని, ఎంపికైన అభ్యర్థులకు మంచి శాలరీ ఉంటుందని, రీసెంట్ సీవీ తో రావాలని ప్లేసెమెంట్ అధికారి అన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-2003 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులను ఆహ్వానించి, శాలువా, పూలమాలతో సత్కరించి, చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మేము సైతం అనే కార్యక్రమం ద్వారా ఆపదలో ఉన్న మిత్రులను ఆర్థికంగా ఆదుకుంటున్నారు. ఇందుకు ఉపాధ్యాయులు చాలా సంతోషం వ్యక్తం చేసి, అభినందించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 21వ వార్డుకు చెందిన ద్యారపోగు రాములు కుమారుడి వివాహానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకులతో కలిసి ఫోటోలు దిగి కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మన్నెంకొండ, రంగాపురం రామచంద్రారెడ్డి, గోపాల్పేట మాజీ సర్పంచ్, ఎంపీపీ సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన - ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అనకాయ పల్లి తండాకు చెందిన బద్దమ్మ అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం మరణించింది. ఈ విషయం తండా నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ , మేఘన్న చేయూత క్రింద రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆర్థిక సాయం అందించిన వారిలో మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు, చంద్రు , సేవియా నాయక్ ఉమ్లా నాయక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు, తస్మాత్ జాగ్రత్త...

**- లోన్ ఆప్స్ ద్వారా అప్పు... మీ ప్రాణాలకు ముప్పు.**

**- సైబర్ నేరగాళ్లు డబ్బు దోచేస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేయండి**

**- NCRP portal (www.cybercrime.gov.in) లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతము అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని అవి జిల్లాలో పై స్థాయి అధికారుల ఫోటోలను వాట్సప్ డీపీలుగా మార్చుకొని కిందిస్థాయి ఉద్యోగులను డబ్బులు పంపమని వాట్సప్ మెసేజ్ లు చేయడం జరుగుతుంది. అలాంటి వాటిని ఎవరు నమ్మరాదని పై స్థాయి అధికారులు ఎవరూ డబ్బులు అడగరని గుర్తించుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మరియు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి మరియు 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్ను సంబంధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి సైబర్ నేరగాళ్లు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు. తెలియని నెంబర్ నుంచి వాట్సాప్ లో కానీ ఇన్స్టాగ్రామ్ లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటో లను న్యూడ్ ఫోటో లుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తాము ,ఫోటోలు పంపిస్తాం ,యు ట్యూబ్ లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకం అని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని ఎస్పీ తెలిపారు.

## వెల్టూర్ గ్రామానికి శాశ్వత నీటి పరిష్కారం

**- అపర భగీరథుడు కెఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కళ్యాణ్ కుమార్**

**- ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు**





**చిన్నంబావి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వెల్టూర్ గ్రామ%శీ%లో ఉన్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేసిన కెఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొత్త కళ్యాణ్ కుమార్. వెల్టూర్ గ్రామంలో నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజల కష్టాలను చూసి తన సొంత ఖర్చుతో కెఎంఆర్ ట్రస్ట్ అధ్వర్యంలో (18 లక్షల రూపాయలు వేచించి) రెండు బోర్లు వేయించి రెండు కిలోమీటర్లు పైప్ లైన్ చేసి నీటిని ఊరిలోకి పంప్ చేసి అక్కడినుండి మోటర్ ల సహయంతో మిషన్ భగీరథ పైప్ లైన్ కు కలిపి వెల్టూర్ గ్రామానికి శాశ్వత నీటి పరిష్కారం చేసిన కాంగ్రెస్ పార్టీ యువనేత కొత్త కళ్యాణ్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చి స్విచ్ ఆన్ చేసి నీటిని వదిలిన రాష్ట్ర పర్యాటక %ద% సాంస్కృతిక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అనంతరం జూపల్లి కృష్ణారావు కొత్త కళ్యాణ్ రావును శాలువాతో సన్మనిచటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## చల్లా వంశీ చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్**



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్ తెలిపారు. ఆదివారం మండలంలో ఉన్న అంకిళ్ల గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందుతాయని సూచించారు. గ్రామ గ్రామాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియపరచాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీ చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, కతా ల్ హుస్సేన్ ,మోహన్ రెడ్డి, రాములు ,వెంకట్ రెడ్డి ,కృష్ణయ్య, ఖాజాఉసేన్ ,సాయన్న , గోవింద్ , అంజన్న , శివ , గోవర్ధన్ , ప్రవీణ్ , తదితరులు పాల్గొన్నారు.

## పదర మండలం ఇప్పలపల్లి గ్రామంలో ఘనంగా బిజెపి ఎన్నికల ప్రచారం





**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** ఈరోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ పోతుగంటి రాములు గారి అబ్బాయి నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గారు. ఉమ్మడి మడలము లో ప్రచారంచశరు పదర.అమ్రాబాద్. మున్నూరు గ్రామస్తులందరూ నరేంద్ర మోడీ గారికి మరొకసారి ప్రధానమంత్రి చేస్తామని,భరత్ ప్రసాద్ ని గెలిపిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నగరాజు .అమ్రాబాద్. మండల బీజేపీ అధ్యక్షుడు గోలి రాజు బీజేపీ నేతలు అందరూ కలిసి.ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456